# కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మొద్దు

**బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి .. ముమ్మరంగా ప్రచారం.. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేయాలని వేడుకోలు**

చర్లపల్లి, నవంబర్ 14 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున గర్ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కాలనీవాసులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ప్రచారంను ముమ్మరం చేస్తున్నామని, పలు కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నామని, నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అమలు కానీ హామీలను నమ్మి మోసపొవద్దని, కాంగ్రెస్, బీజేపీలకు అధికారం ఇస్తే ప్రజా సంక్షేమ పథకాలను విస్మరిస్తారన్నారు. కాలనీలోని ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు బండి నర్సింగ్‌ముదిరాజ్, అప్పారావు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, సప్పిడి శ్రీనివా స్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, రఫీ, కాలనీవాసులు వెంకటేశ్, తోట వెంకన్న, విజయభాస్కర్, విష్ణు, సాయిప్రసాద్, జగన్మోహన్‌రెడ్డి, కాలనీ డైరెక్టర్ తిరుపతియాదవ్, సలహాదారులు పిట్టల నాగరాజు, కృష్ణ, లక్ష్మికాంతయ్య, చిత్తయ్య, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సయ్యద్ సాదిక్, బాలు, యాదగిరి, విమల, తదితరులు పాల్గొన్నారు.

***కాప్రా డివిజన్‌లో..***

కాప్రా, నవంబర్ 14: కాప్రా డివిజన్‌లో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం డివిజన్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. హైటెక్ కాలనీ, వెంకటాద్రినగర్, ఎల్లారెడ్డిగూడ, సాయిరాంనగర్ తదితర ప్రాంతాల్లో బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ..కేసీఆర్ పథకాల పట్ల అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని, అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరి భాస్కర్‌గౌడ్, కాశీనాథ్, మధు, నాగరాజు, నవీన్‌గౌడ్, యుగంధర్, బాల నర్సింహ, నర్సింగ్, శశికిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్, నాగార్జుననగర్ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న కాలనీవాసులు

***భారీ మెజార్టీతో గెలిపిద్దాం.***

రామంతాపూర్, నవంబర్ 14 : ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు రామంతాపూర్ డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం డివిజన్ పరిధిలోని గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్యాల నర్సింహ, మధుసూదన్‌రెడ్డి, కొప్పు నర్సింగ్‌రావు, తిప్పని సంపత్‌కుమార్, చారి, వెంకటేశ్‌చారి, యాలాల వెంకటేశ్, ధనంజయ్‌గౌడ్, ఆలె రమేశ్, తుఫాన్, బాలాకుమార్, సైదులు మేస్త్రి, లక్ష్మీ, స్వప్నా, సబితా, తదితరులు పాల్గొన్నారు.

***బండారికి మద్దతు ..***

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర కాపు సంఘం యువ ఉపాధ్యక్షుడు గడ్డం రవికుమార్ స్పష్టం చేశారు. మంగళవారం బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఆయన తమ మద్దతును ప్రకటించారు. అనంతరం రామంతాపూర్‌లో మాట్లాడుతూ.. అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నలు పొందిన నాయకుడు బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఉప్పల్ నియోజక వర్గం ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు.



కాప్రా డివిజన్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



రామంతాపూర్ ,గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న గడ్డం రవికుమార్




భవానీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు



హెచ్‌బీకాలనీ ఫేజ్-1లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, శ్రీనివాస్‌రెడ్డి

## నిజమైన ఉద్యమకారులు బీఆర్ఎస్‌ను వీడలేదు..

రామంతాపూర్, నవంబర్ : తెలంగాణ ఉద్యమంలో పని చేసిన నిజమైన ఉద్యమ కారులు బీఆర్ఎస్‌ను వీడలేదని బీఆర్ఎస్ పార్టీ రామంతాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు, తెలంగాణ మలి దశ ఉద్యమకారులు బైగల్ల జంగయ్య, వేముల చిన్న కుమార్, సీమ అశోక్ లు తెలిపారు. మంగళవారం పాతరామంతాపూర్‌లో వారు మాట్లాడుతూ ..బీఆర్ఎస్ మలిదశ ఉద్యమం నుండి తెలంగాణ సాధన కోసం తాము ముందున్నామన్నారు. తాము అసలైన,సిసలైన ఉద్యమకారులమన్నారు. కొంత మంది నాయకులు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం తాము అందరం కలిసికట్టుగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల మధు,జెర్రిపోతుల రఘుగౌడ్.తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాచారంలో భాగంగా మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్



నాచారంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు యువకులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, చిత్రంలో ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, తాడూరి శ్రీనివాస్

## అత్యధిక మెజారిటీ అందించాలి

**బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**

చర్లపల్లి, నవంబర్ 14 : బీఆర్ఎస్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి గడపగడపకు ప్రచారం నిర్వహించి.. అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, నియోజకవర్గం పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని పరివార్ హోటల్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి వారు ఉప్పల్ నియోజకవర్గ స్థాయి క్లస్టర్, బూత్ కమిటీ సభ్యులకు సమావేశం నిర్వహించి .. కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ రూపొందించిన మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బూత్‌ల వారీగా ప్రచారంను ముమ్మరం చేయాలని కోరారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో దేశంలో ఏ రాష్ట్రం సాధించని ప్రగతిని తెలంగాణ రాష్ట్రం సాధించిందని, రైతులు, మహిళలు, యువత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలోని బూత్ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి గడప గడపకు ఎన్నికల మ్యానిఫెస్టోను తీసుకువెళ్లాలని, ఎన్నికల అనంతరం సీఎం కేసీఆర్ చేపట్టనున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుపై ఓటు వేసే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ అందించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శు లతో పాటు బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక..

ఉప్పల్, నవంబర్ 14 : చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సాయికుమార్, రాజు, రంజిత్ బృందం మంగళవారం బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈ మేరకు ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి.. వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నేతలు ప్రవీణ్, నర్సింగ్ రావు, జగన్ , భాస్కర్, కిషన్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, రవికుమార్‌గౌడ్, తిరుపతి, శ్యామ్, బాలు, సంతోష్ పాల్గొన్నారు.



క్యాబ్ డ్రైవర్స్‌కు గులాబీ కండువాలు కప్పుతున్న బండారి లక్ష్మారెడ్డి

***బీఆర్ఎస్‌లో చేరిన యువత***

నాచారం డివిజన్ రాఘవేంద్రనగర్, అన్నపూర్ణకాలనీలోని యువకులు మంగళవారం గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈమేరకు వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, యువకులు పాల్గొన్నారు.

***కార్పొరేటర్ ఇంటింటి ప్రచారం ..***

నాచారంలోని బూత్‌కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారంలో నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు. ఈమేరకు ఇంటింటికి తిరుగుతూ పార్టీ మ్యానిఫెస్టోను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా నాచారంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ బండారికి మద్ద తుగా ఉండాలని కోరారు. కేసీఆర్‌పై నమ్మకంతో పనిచేయాలని, బండారి లక్ష్మారెడ్డికి భారీ మెజారీటిని అందించి, సేవలు కొనసాగించేలా భరోసాని అందించాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

***యువకాపు సంఘం మద్దతు ..***

ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి పలువురు నేతలు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర యువకాపు నాయుడు సంఘం రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ గడ్డం రవికుమార్ కలిసి మద్దతు ప్రకటించారు. బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషిచేస్తామన్నారు.